ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.17.02.2026 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

**1.** గత రెండు ఏళ్ళలో జీవవిజ్ఞాన రంగంలో సుమారు 73 వేల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**2.** అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ 2026ను వీక్షించడానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు.

**3.** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడం కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

**4.** రాష్ట్రంలో వివిధ కారణాలతో 11 చోట్ల వాయిదా పడిన పురపాలక ఛైర్మన్ , వైస్ ఛైర్మన్ల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది.

**<u>బయో ఆసియా -2026 ముఖ్యమంత్రి</u>**

గత రెండు ఏళ్ళలో జీవవిజ్ఞాన రంగంలో సుమారు 73 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బయో ఆసియా 2026 సదస్సును ఈరోజు హైద్రాబాద్ హైటెక్స్ లో ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కొద్ది వారాల క్రితం దావోస్‌లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించినట్లు పేర్కొన్నారు. జీనోమ్ వ్యాలీని విస్తరించి , ప్రపంచ స్థాయి పరిశోధన , ఆవిష్కరణలకు "వన్-బయో"ను తమ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా , 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేయడంతో పాటు , పలు గ్లోబల్

కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామనీ పేర్కొన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణుల నేపద్యంలో పరిశోధన సంస్థలు , కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు , ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం ఎంతైనా అవసరమని చెప్పారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందనీ ముఖ్యమంత్రి వివరించారు.

**బైట్ ... రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్య స్థానంగా మారిందనీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సులో ఫార్మా , బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్ , వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాలకు చెందిన ప్రముఖులు , బిజినెస్ లీడర్స్ పాల్గొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 4 వేల మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరతున్నారు.

బైట్ ... శ్రీధర్ బాబు

MSM/ RNU/ HYD

**PREZ - AP VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష International Fleet Review (IFR) 2026ను వీక్షించడానికి ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఆమె ఈ సాయంత్రం విశాఖపట్నం చేరుకుంటారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. అనంతరం రాష్ట్రపతి గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తారు. రేపు , సాయుధ దళాల సుప్రీం కమాండర్ హోదాలో రాష్ట్రపతి IFR 2026ను వీక్షిస్తారు. విశాఖపట్నం తీరంలో భారత్ దాని మిత్ర దేశాల నుండి వచ్చిన నౌకలు , జలాంతర్గాములు, విమానాల అద్భుతమైన శ్రేణిని రాష్ట్రపతి సమీక్షిస్తారు. "సముద్రాల ద్వారా ఐక్యత , మైత్రి వారధులను బలోపేతం చేయడం" అనే ఇతివృత్తంతో భారత నావికాదళం నిర్వహించే ఈ సమీక్ష సముద్ర సామర్థ్యం , సహకారం, సముద్రంపై భారత్ సార్వభౌమత్వాన్ని ప్రదర్శిస్తుంది. బంగాళాఖాతం ప్రాంతంలో పాల్గొనే

నావికాదళాల మధ్య వృత్తిపరమైన  నిబద్ధత, పరస్పర వ్యూహాత్మక సహకారాన్ని మరింతగా పెంచే లక్ష్యంగా పని చేసే 13వ ఎడిషన్ మిలన్  బహుళపక్ష నావికా విన్యాసం హిందూ మహాసముద్ర నావికా సింపోజియం కాన్క్లేవ్‌తో పాటు IFR జరుగుతోంది.

NSD

**<u>నల్లగొండ జిల్లా</u>**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడం కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రకాశం బజార్  , పాత కలెక్టరేట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఉదయం జిల్లా కేంద్రంలో అధికారులతో కలిసి పర్యటిస్తూ... స్థానిక సమస్యల పరిష్కారానికి మంత్రి తక్షణ చర్యలు చేపట్టారు. ప్రకాశం బజార్లో ఫుట్ పాత్ పై పూలు , పండ్లు, కూరగాయల వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారాలను పాత కలెక్టరేట్ లోకి మార్చాలని అధికారులను ఆదేశించారు.

పీటీసీ, నల్గొండ

**<u>ఛైర్మన్ ఎన్నిక</u>**

రాష్ట్రంలో 116 పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్  , వైస్ ఛైర్‌పర్సన్ స్థానాలకు నిన్న ఎన్నికలు నిర్వహించగా.. వివిధ కారణాలతో 11 చోట్ల వాయిదా పడ్డాయి. వాయిదా పడిన చోట్ల ఈరోజు ఎన్నికలు జరుగుతున్నాయి.

డెస్క్

**<u>భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ ఛైర్మన్</u>**

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ గా రెండవ వార్డ్ కౌన్సిలర్ దొడ్డ కిరణ్ మిత్ర , వైస్ చైర్మన్ గా 17వ వార్డు కౌన్సిలర్ పెండ్యాల రాజు ప్రమాణ స్వీకారం చేశారు. నిన్న చైర్మన్  , వైస్ చైర్మన్ పదవులకి అభ్యర్థులు ఖరారు కాకపోవడంతో కొత్తగూడెం ఆర్డీఓ మధు ఈరోజు ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.

పిటిసి, **కొత్తగూడెం**

**<u>రాజన్న సిరిసిల్ల జిల్లా</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల , వేములవాడ మున్సిపాలిటీలలో 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున , విజయోత్సవాలకు అనుమతి లేదని , రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహేశ్ బీ గీతే పేర్కొన్నారు. ఐదుగురు కంటే ఎక్కువగా గుమికూడొద్దని, ర్యాలీలు తీయడం, సభలు, బైక్ ర్యాలీలు, టపాసులు కాల్చడం, సమావేశాలు ఏర్పాటు చేయడం నిషేధమ ని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

పి టి సి, సిరిసిల్ల

**<u>జనగామ</u>**

జనగామ మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ యంత్రాంగం నిషేధాజ్ఞలు విధించింది. నిన్న పెద్ద ఎత్తున జనం మున్సిపల్ కార్యాలయానికి రావడంతో ఇబ్బందులు ఏర్పడిన దృష్ట్యా ఈరోజు వెస్ట్ జోన్ డిసిపి రాజ మహేంద్ర నాయక్ , ఏసీపీ పండరీ చేతన్ నితిన్ ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున తమ బలగాలను మోహరించారు.

పిటిసి, జనగామ

**CM RIVIEW**

రాష్ట్ర సచివాలయంలో ఈ మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మున్సిపల్ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పట్టణాభివృద్ధి , మౌలిక సదుపాయాల కల్పన , పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి అధికారులతో చర్చిస్తారు.

డెస్క్

**KCR BIRTHDAY WISHESH**

మాజీ ముఖ్యమంత్రి , ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలి పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ , రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

డెస్క్

**MULUGU**

గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లాలో నూతనంగా ఎన్నికయిన ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావు పేట మండలాలకు చెందిన 74 మంది గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన 5 రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

బైట్ ... సీతక్క

పిటిసి, ములుగు

**B. KGM**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు జిల్లా ఉద్యానవన శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఉద్యాన , పట్టుపరిశ్రమ శాఖ అధికారి జంగ కిషోర్ తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు ఎకరాకు 9 వేల 600 రూపాయల సబ్సిడీ అందించనున్నట్లు చెప్పారు.

బైట్ ... జంగ కిషోర్, ఉద్యాన అధికారి

PTC- కొత్తగూడెం